క్లుప్తంగా

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాజానగరం: స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ ఎన్వీవీఎస్ఎన్ మూర్తి సూచించారు. స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు, జీవనోపాధి కోసం రూపొందించే వార్షిక ప్రణాళికలపై స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో వీఏఓలు, ఎన్యూమరేటర్లలకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం జి.సునీత, సీపీజీ నాగార్జున, సీపీకే భీమరాజు, సీసీలు మైథిలి, ఆశదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష

సీతానగరం: మండలంలోని ఉపాధి హామీ కూలీలకు రోజు కనీసం వేతనం రూ.290 ఉండేలా చూడాలని ఎంపీడీఓ ఎం.భారతి సూచించారు. గురువారం సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువ కుటుంబాలకు వంద రోజుల పని దినాలు కల్పించాలన్నారు. వేసవిలో పశువుల నీటి తొట్టెలు నిర్మాణం చేపట్టాన్నారు. లక్ష్యం మేరకు ఫారం పాండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. వంద రోజుల పనిదినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీఓ కె.నాగ శేషవేణి, టెక్నీకల్ అసిస్టెంట్లు ఎ.చక్రవర్తి పాల్గొన్నారు.

నవోదయకు రేష్మి ఎంపిక



రంగంపేట: నవోదయ ప్రవేశ పరీక్షలో ముకుందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వట్టికూటి రేష్మి ప్రతిభ చూపి ఆరో తరగతిలో ప్రవేశానికి ఎంపికైనట్టు హెచ్ఎం సీహెచ్ వెంకటరత్నం గురువారం తెలిపారు. రేష్మి ఎంపిక పట్ల మండల విద్యాశాఖాధికారులు కె.శ్రీనివాసరావు, పి.మధుసూధనరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సుక్కిరెడ్డి బాపిరాజు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు.

సత్తెమ్మతల్లికి పూజలు

బిక్కవోలు: మండలంలోని కాపవరంలో వేంచేసిన సత్తెమ్మతల్లి జాతర మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సర్పంచి సత్యంశెట్టి వెంకటరమణ, ఎంపీటీసీ మార్శెల్ల భీష్ముడు తదితరులు పాల్గొన్నార

ఉప పోరులో వైఎస్సార్ సీపీ విజయం

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు సత్తాచాటారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు, పలు గ్రామాల ఉప సర్పంచులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజేతలకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేసి ప్రమాణస్వీకారం చేయించారు.

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ మద్దతుదారుల విజయం
- పలువురు అభ్యర్థులు ఏకగ్రీవం



మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన వంశీధర్‌ను సత్కరిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు



మల్లిపూడి ఉప సర్పంచ్‌గా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న అప్పాయ్యమ్మ



బిక్కవోలు ఎంపీపీగా ప్రమాణం చేస్తున్న తేతలి సుమ

రంగంపేట: మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడిగా వైఎస్సార్ సీపీకి చెందిన సిద్దెల వంశీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతకుముందు మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడిగా పని చేసిన కొల్లాటి రత్నబాబు గతేడాది అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో అప్పటి నుంచి ఈ పదవి ఖాళీగా ఉంది. తాజాగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. మండలంలో మొత్తం 16 మంది ఎంపీటీసీలకు గాను 15 మంది వైఎస్సార్ సీపీ ఎంపీటీసీలు కాగా ఒకరు టీడీపీకి చెందిన ఎంపీటీసీ ఉన్నారు. ఈ ఎన్నికకు వైఎస్సార్ సీపీకి చెందిన 15 మంది ఎంపీటీసీలు హాజరయ్యారు. మండల కో–ఆప్షన్ పదవికి పెదరాయవరం గ్రామానికి చెందిన సిద్దెల వంశీధర్ నామినేషన్ వేశారు. కేవలం ఒక్క నామినేషన్ మాత్రమే అందడంతో ఎన్నికల అధికారి బీవీ గిరి సిద్దెల వంశీధర్‌ను మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. అనంతరం వంశీధర్‌కు ఎన్నికల అధికారి గిరి ధ్రువీకరణ పత్రం అందించి, ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ చినరాముడు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వీర సాయిబాబా, కార్యదర్శులు బి.వెంకన్నబాబు, కాత్యాయని పాల్గొన్నారు.

కో–ఆప్షన్ సభ్యుడి ఎన్నికపై హర్షం

రంగంపేట: మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడిగా సిద్దెల వంశీధర్ ఎన్నిక పట్ల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వంశీధర్‌ను జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయేలు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందరాజు, వైఎస్సార్ సీపీ కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు కుసుమంచి కృష్ణంరాజు, వైఎస్ ఎంపీపీలు రాయుడు రాంబాబు, మట్టా శ్రీను, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పలు గ్రామాలు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బిక్కవోలు ఎంపీపీగా సుమ ఏకగ్రీవం

బిక్కవోలు: మండల పరిషత్ అధ్యక్షురాలిగా తొస్సిపూడి ఎంపీటీసీ సభ్యురాలు తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండలం పరిషత్ కార్యాలయం వద్ద గురువారం పంచాయతీ డీఈ అచ్యుత్ రామారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. 20 మంది ఎంపీటీసీలకు గాను 10 మంది మాత్రమే హాజరయ్యారు. వీరిలో తేతలి సుమ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అచ్చుత్‌రామారెడ్డి ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని అందించి ఆమెతో ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆమె ఘనంగా సత్కరించి అభినందించారు. ఎంపీపీ తేతలి సుమ మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యులు, ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలోని జేసీ చిన్నరాముడు, ఎంపీడీవో వి.శ్రీనివాస్, తహసీల్దార్ బిఎస్‌వీవీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మునికూడలి ఉపసర్పంచ్‌గా సత్యవేణి

సీతానగరం: మండలంలోని మునికూడలి పంచాయతీ ఉపసర్పంచ్‌గా అనిమిల్లి సత్యవేణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ సచివాలయంలో గురువారం ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అబ్జర్వర్‌గా ఈవోపీఆర్డీ కేవీఎస్ఎస్ మూర్తి వ్యవహరించారు. పది మంది వార్డు మెంబర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మునిదీప్తి మాట్లాడుతూ పంచాయతీలోని 3వ వార్డు మెంబర్ ముప్పిడి సురేష్ గతంలో ఉపసర్పంచ్‌గా ఉండేవారని, ఆయన తన పదవికి రాజీనామా చేయడంతో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించామన్నారు. నాల్గో వార్డు మెంబర్ అనిమిల్లి సత్యవేణిని ఉపసర్పంచ్‌గా వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అబ్జర్వర్ మూర్తి ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని అందించారు.

ఉప సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం

రంగంపేట: మండలంలోని మల్లిపూడి గ్రామ ఉపసర్పంచ్‌గా వైఎస్సార్ సీపీకి చెందిన నూకతట్టు అప్పాయ్యమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటివరకూ ఉప సర్పంచ్‌గా ఉన్న మేడిద చక్రం తనఉప సర్పంచ్ పదవికి ఎనిమిది నెలల క్రితం రాజీనామా చేయడంతో అప్పటి నుంచి ఉప సర్పంచ్ పదవి ఖాళీగా ఉంది. తాజాగా ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ ఇవ్వడంతో ఎన్నిక నిర్వహించారు. మల్లిపూడి గ్రామ పంచాయతీలో మొత్తం 12 మంది వార్డు సభ్యులు, సర్పంచ్‌తో కలసి 13 మందితో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఎనిమిది మంది కోరం ఉండాల్సి ఉండగా 9 మంది వార్డు సభ్యులు హాజరు కావడంతో ఎన్నిక నిర్వహించారు. 3వ వార్డు సభ్యురాలు నూకతట్టు అప్పాయ్యమ్మను ఉప సర్పంచ్‌గా 6వ వార్డు సభ్యుడు మేడిద చక్రం ప్రతిపాదించగా, 7వ వార్డు సభ్యుడు మట్టపర్తి శ్రీను బలపరిచారు. మరే ఇతర ప్రతిపాదన రాకపోవడంతో అప్పాయ్యమ్మ ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి, ఈఓపీఆర్డీ పి.వెంకటరత్నం ప్రకటించారు. ఆమెకు ధ్రువీకరణ పత్రం అందించి ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ వేము మాధవి చిరంజీవి, కార్యదర్శి ఎల్.త్రిమూర్తులు పాల్గొన్నారు.

రామేశ్వరం ఉప సర్పంచ్‌గా వీరవెంకటసత్యనారాయణ

పెదపూడి: రామేశ్వరం గ్రామ ఉప సర్పంచ్‌గా ఏడో వార్డు సభ్యుడు డి.వీరవెంకటసత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బైరవ తెలిపారు. రామేశ్వరంలో గురువారం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. 14 మంది వార్డు సభ్యులు గల పంచాయతీలో కేవలం 8 మంది సభ్యులు ఎన్నికకు హాజరయ్యారు. వారిలో వీరవెంకటసత్యనారాయణను ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారన్నారు.

ఉప సర్పంచ్‌గా ప్రభావతి

రాజానగరం: మండలంలోని పాతతుంగపాడు పంచాయతీ ఉపసర్పంచ్‌గా పోటి ప్రభావతి ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఈ ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన ఈఓపీఆర్డీ వై.వాణి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించి, ఆమెకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ పంచాయతీ ఉపసర్పంచ్‌గా ఉన్న మేడిద సూర్యారావు రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక జరిగింది. ఒకటో వార్డు సభ్యురాలుగా ఉన్న ప్రభావతిని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీలో 10 వార్డులుండగా అన్నిటా వైఎస్సార్ సీపీ మద్దతుదారులు సభ్యులుగా ఉన్నారు.

కాలువలో వ్యర్థాల తొలగింపు



కోరుకొండ కాలువలో వ్యర్థాలు, చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్

కోరుకొండ: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కాలువ ఆక్రమణలు, అపారిశుద్ధ్యంపై ఇటీవల సాక్షిలో 'ఆక్రమణల చెరలో కాలువ-వ్యర్థాలతో దుర్వాసన' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై పంచాయతీ అధికారులు స్పందించారు. కార్యదర్శి రమేష్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం పారిశుధ్య పనులు నిర్వహించారు. కాలువలోని వ్యర్థాలను తొలగించి, ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకున్నారు. బస్టాండ్ సెంటర్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

సీతానగరం: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతిపై క్రైస్తవ సంఘాలు, కుటుంబ సభ్యులకు పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన హత్య కావచ్చని వారు భావిస్తున్న నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు నిగ్గుతేల్చాలని కోరారు.

చిన్న హంస మృతి పార్టీకి తీరని లోటు



ద్వారంపూడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కో ఆర్డినేటర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: వైఎస్సార్ సీపీ బలోపేతానికి, విజయానికి 2014 నుంచి ఇప్పటి వరకు విశేషమైన సేవలందించిన నేత జి.మామిడాడ గ్రామ కన్వీనర్ ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి (చిన్న హంస) అని ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తిలో గురువారం పార్టీ శ్రేణులు సూర్యనారాయణరెడ్డి సంతాప సభ నిర్వహించారు. తొలుత సూర్యనారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్యనారాయణరెడ్డి మృతి పార్టీకి, తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అన్నారు. సూర్యనారాయణరెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని 2019 ఎన్నికల్లో విజయానికి కృషి చేశారన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మండ రాజారెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, అనపర్తి, పెదపూడి మండలాల పార్టీ కన్వీనర్లు సత్తి రామకృష్ణారెడ్డి, గుత్తుల రమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సత్తి భగవాన్ రెడ్డి, సర్పంచులు డొకుబుర్ర మీనాక్షి, కుడిపూడి మాధవిలత, సుందరపల్లి ప్రమీళ, ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి దుర్గాప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు ద్వారంపూడి వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



క్లబ్ అధ్యక్షుడు భాస్కరరెడ్డి

పెదపూడి: జి.మామిడాడలో జీఆర్ఎస్ఏ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ద్వారంపూడి సూర్యనారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎన్నికల అధికారి, డిప్యూటీ తహసీల్దార్ జే.గోవింద్ తెలిపారు. జి.మామిడాడలో క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారిగా గోవింద్, ప్రముఖ అడ్వకేట్ మండ రాజారెడ్డి ఎన్నికల పర్యవేక్షుడిగా వ్యవహరించారు. క్లబ్ నూతన అధ్యక్షుడు భాస్కరరెడ్డితో పాటు కార్యదర్శిగా పప్పు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పడాల సత్యనారాయణరెడ్డి, నల్లమిల్లి భాస్కరరెడ్డి, ట్రెజరర్‌గా ద్వారంపూడి బంగారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ద్వారంపూడి సోమిరెడ్డి, జాయింట్ ట్రెజరర్లగా ద్వారంపూడి శ్రీనివాస్‌రెడ్డి, ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పప్పు చిన్నారెడ్డి తోపాటు మరో పది మందిని ఎన్నుకున్నారు. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సత్తి భగవాన్‌రెడ్డి, చాంబర్‌ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు ద్వారంపూడి వెంకటరెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షులు ద్వారంపూడి వెంకట్‌రెడ్డి, సబ్బెళ్ల అప్పారెడ్డి, సబ్బెళ్ల మోహన్‌రెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి, క్లబ్ ప్రతినిధులు సబ్బెళ్ల శివన్నారాయణరెడ్డి, సబ్బెళ్ల సూరన్నబాబు, ద్వారంపూడి బ్రహ్మానందరెడ్డి, ద్వారంపూడి జగదీశ్వరరెడ్డి, ప్రత్యూష మురళీ తదితరులు పాల్గొన్నారు.



